
# ఎల్ఆర్ఎల్ స్కీమ్‌లో 25 శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

## : మునిసిపల్ కమిషనర్ వెంకట గోపాల్

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 3 :**

ఎల్ఆర్ఎల్ స్కీమ్‌లో ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ(తగ్గింపు)ను మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ అన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫీల్డ్ వెరిఫికేషన్ కోసం సిబ్బందితో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్స్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఎంఏయూడీ నియమ నిబంధనలు అధికారులకు, మున్సిపాలిటీలోని వివిధ డవలపర్స్‌కి వివరించడం జరిగిందన్నారు. జీవో ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై 25 శాతం రాయితీ కల్పించిందన్నారు. మున్సిపల్ పరిధిలో విస్తృత స్థాయిలో ప్రచారం, కాల్ సెంటర్, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రొహిబుటెడ్ ల్యాండ్స్, వాటర్ బాడీస్‌కి 200 మీటర్లకు బయట ఉన్న వాటిని తక్షణమే గుర్తించి మార్చి 31వ తేది వరకు ఎల్ఆర్ఎస్ ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు, వార్డు అధికారులకు ఆదేశించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ల అధికారులు, అసిస్టెంట్లు, వార్డు అఫీసర్లు, ఆపరేటర్లు, ఆర్పీలు, డవలపర్స్ పాల్గొన్నారు.






# చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాధ్యత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సంద్రుగు శ్రీకాంత్

**తెలంగాణ వీణ, చేగుంట**



చేగుంట మండల%శీ% గొల్లపల్లి గ్రామానికి చెందిన చెంది కృష్ణ మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, వారి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ట్రేజరర్ బాల్ రెడ్డి, %బాు% సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, గ్రామ నాయకులు భిక్షపతి, వెంకట్ రెడ్డి, తిరుపతి రెడ్డి,శ్రీను, గణేష్ , చెంది లక్ష్మణ్ , చెంది రామ్ , వెంకటేష్ ,సాయికుమార్ , తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మల్లికార్జున స్వామి జాతరలు

## స్వామి వార్లను దర్శించుకున్న ఎంఎల్ఏ, ఎంపీ





**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 3 :**

శామీర్‌పేట మండలంలోని అలియాబాద్, శామీర్‌పేట, తుర్కపల్లి గ్రామాలు ఆధ్యాత్మికచింతనతో మార్మోగాయి. మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం, జాతర, అగ్నిగుండాలు, గొలుసులు తెంపుట, బోనాల ఊరేగింపులతో ఆలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. జాతర సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటెలలు స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికచింతన ప్రతి ఒక్కరికి అవసరమే అన్నారు. సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దగొల్ల, యాదవ కురుమ సంఘాల నేతలు, ఏఎంసీ చైర్మన్ నర్సింలుయాదవ్, మాజీ సర్పంచ్‌లు బాలమణి, కిశోర్‌యాదవ్, గుర్క కుమార్, కవితవేనుగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సుదర్శన్, రేణుకమహేందర్‌రెడ్డి, సగ్గు శ్రీనివాస్, కోడూరి అశోక్, సుజీత తిరుపతిరెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ఏపి అగ్రోస్ ఇండస్ట్రీస్ నిర్లక్ష్యంతో మూతపడ్డ హైదరాబాద్ కెమికల్ ఫెర్టిలైజర్స్ కంపెనీనీ రీ ఓపెన్ చేయాలి

**తెలంగాణ వీణ/తార్నాక:**

మూతపడ్డ హైదరాబాద్ కెమికల్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కంపెనీని రీ ఓపెన్ చేయాలనీ ఆ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం మౌలాలీ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఆ కంపెనీని యూనియన్ నాయకులు వెళ్లి పరిశీలించారు. ఆనంతరం జయశంకర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ అధ్యక్షులు వి. మురళీ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎం. జాన్ తదితరులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రధానంగా వ్యవసాయానికి ఉపయోగపడే ఎరువులు, సల్ఫ్యూరిక్ యాసిడ్, సల్ఫర్ పాస్ఫేట్, ఫెర్టిలైజర్స్ మిక్సర్, నత్రజనీ, హైడ్రోక్లోరిక్ యాసిడ్, మెగ్నీషియం సల్ఫేట్ వంటి ఉత్పత్తులను అందించిన కంపెనీగా ఎంతో పేరుందన్నారు. లాభాల్లో ఉన్న కంపెనీనీ ఏపి స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ జాయింట్ వెంచర్గా తీసుకోవడం జరిగిందన్నారు. కానీ ఆగ్రో ఇండస్ట్రీస్ నిర్లక్ష్యంతో గత 30 సంవత్సరా క్రితం 1987 జులై 3న లిక్విడేటర్ను






అపాయింట్మెంట్ చేసినప్పటికీ పూర్తి ఎప్రాసెస్ చేయకుండా కంపెనీనీ మూసి వేశారన్నారు. సరైన సెక్యూరిటీ లేని కారణంగా ఆ కంపెనీలో ఎంతో విలువైన మిషనరీ పాడైపోవడంతో పాటు దొంగల పాలైందన్నారు. దాదాపు 24 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కంపెనీ భూములు అన్యా క్రాంతం అవుతున్నాయని వివ రించారు. ఇప్పటికే కంపెనీ భూములు దాదాపు 50 శాతం వరకు కబ్జాలకు గురైనట్లు వారు పేర్కొంటున్నారు. కంపెనీ భూముల్లో టెరిటరీ ట్రీట్మెంట్ వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ విషయమై త్వరలో ముఖ్యమంత్రిని, సంబంధిత మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలిసి సమస్యను విన్నవిస్తా మన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కంపెనీనీ తిరిగి ప్రారం భించేందకు చర్యలు తీసుకోవాలనీ విజ్ఞప్తి చేస్తున్నారు. అన్యాక్రాంతమైన కంపెనీ భూములను హైడ్రా ద్వారా స్వాధీనం చేసుకోవాలనీ యూనియన్ నాయకులు కోరు తున్నారు. ఈ సమావేశంలో యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్ సత్తయ్య, జాయింట్ సెక్రటరీ మల్లేష్, జాకబ్ తదితరులున్నారు.

# డివిజన్ సమస్యలపై పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తో చర్చ..

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం డివిజన్ పరిధిలోని కాలనీలలో ఉన్న అనేక సమస్యలపై మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకు వెళ్లిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. నాచారం డివిజన్ పరిధిలో కొన్ని ఏండ్లగా పరిష్కారం కానీ డ్రైనేజీ సమస్య, సీసీ రోడ్ల సమస్య, మాన్ హెూల్ సమస్యలు మరియు ఇతర అనేక సమస్యలపై ఎంపి తో చర్చించడం జరిగింది. వారు ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించే విదంగా సంబంధిత అధికారులతో సంప్రదించి కావలసిన నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటాను అని హామీ ఇవ్వటం జరిగింది. చంద్రమౌళి, శ్రీధర్ రెడ్డి, హనుమంత్ బిరాధర్, యోగేశ్వర్ రెడ్డి, గంధ మల్ల గోపి, నవీన్ చింటూ, క్రాంతి కుమార్,రాజేష్,మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి...

## తెలంగాణ రైతు సంఘం డిమాండ్

**తెలంగాణ వీణ ఉప్పల్**

రాష్ట్ర ప్రభుత్వం పొద్దుతిరుగుడు పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. లేనియెడల రాష్ట్రవ్యాప్త ఆందోళనల నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నది.పొద్దు తిరుగుడు పంట చేతికి వచ్చి అమ్ముకుందామంటే కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించకపోవడంతో పండిన పంటను రైతులు తక్కువ ధరలకే వ్యాపారులకు అమ్ముకొని నష్టపోతున్నారు. రాష్ట్రంలో 16,840 ఎకరాలల్లో రైతులు పొద్దుతిరుగుడు పంటను సాగు చేశారు. ఒక ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు పొద్దు తిరుగుడు దిగుబడి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం క్వింటాలకు రూ. 7,280 మద్దతు ధరను ప్రకటించింది. కానీ పంట చేతికి వచ్చి పంటను అమ్ముకోవడానికి రైతులు వ్యవసాయ మార్కెట్లలో ఉన్న కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వం ఇంకా కొనుగోళ్లను చేపట్టకపోవడంతో అక్కడ వ్యాపారస్తులు రూ. 4,800 నుంచి రూ. 5,200 క్వింటాలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు క్వింటాలుకు రూ. 2,000 నష్టపోవాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. నూనె గింజల పంటను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం, రైతులు పండించిన పంటను కొనుగోలుచేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో మార్క్ ఫెడ్ ద్వారా పొద్దుతిరుగుడు పంటను ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ సారి కూడా మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు పోతినేనేని సుదర్శన్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రైతు సంఘము టీ. సాగర్ డిమాండ్ చేస్తున్నారు.

# కరీంనగర్ -ఆదిలాబాద్-మెదక్-నిజామాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి

## మల్క కొమరయ్య ఘన విజయం...శుభాకాంక్షలు పోతగాని గోపాల్ గౌడ్.

**తెలంగాణ వీణ/నాచారం:**

కరీంనగర్ -ఆదిలాబాద్-మెదక్-నిజామాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి మల్కా కొమరయ్య 12959తో గెలుపొందారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ తమ విలువైన ఓటును కొమరయ్య,ఓటు వేసి భారీ విజయాన్ని అందించిన టీచర్స్ కు కృతజ్ఞతలు తెలియచేసిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్.



